

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 145 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 22, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగులూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## రెవెన్యూ అధికారులపై పొంగులేటి ఆగ్రహం

**చట్టాలపై అవగాహన లేకపోవడంపై మండిపాటు**

**నల్గొండ,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్):**



రెవెన్యూ అధికారుల తీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నల్గొండ జిల్లా చందంపేటలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజర య్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు ఫిర్యాదుతో ఆర్డీవో రమాణారెడ్డి, తహసీల్దార్‌లను మంత్రి ప్రశ్నలు అడగగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో రెవెన్యూ డివిజన్‌పై ఏమాత్రం అవగాహన లేకుండా ఎలా ఉన్నారని ఆర్డీవోపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఇకపోతే అంతకుముందు ఇబ్రహింపట్నంలో జరిగిన సదస్సులో మంత్రిపాల్గొన్నారు. రైతుల సమస్యకు భూభారతి తీసుకుని వచ్చామని అన్నారు. ధరణితో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటికి ఇందులో చెక్ పెట్టామని అన్నారు.

## పోలీసు కస్టడీకి గోరంట్ల మాధవ్



**గుంటూరు,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్) :**


వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను రెండు రోజుల పాటు– పోలీసుల కస్టడీకి ఇస్తూ గుంటూరు కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 23, 24వ తేదీల్లో గోరంట్ల మాధవ్‌ను కస్టడీలోకి తీసుకొనేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఐదు రోజుల కస్టడీ ఇవ్వాలంటూ నగరం పాలెం పోలీసులు.. కోర్టును కోరారు. కానీ రెండు రోజులు మాత్రమే గోరంట్ల మాధవ్‌ను కస్టడీకి అనుమతి ఇస్తూ గుంటూరు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం రాజమండ్రి జైలులో గోరంట్ల మాధవ్ రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే.ఇటీ–వల టీ–డీపీకి చెందని చేబ్రోల్ కిరణ్ కుమార్.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై వీడియోలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీంతో చేబ్రోలు కిరణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై టీ–డీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అతడిని తెలుగు దేశం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ గుంటూరు జిల్లా పోలీసులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి గుంటూరు తీసుకు వస్తున్నారు.

## హైకోర్టు ఆదేశాలతో జరిమానా కట్టిన చెన్నమనేని

**హైదరాబాద్,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ రూ.25లక్షల డీడీని హైకోర్టులో అందించారు. జర్మన్ పౌరసత్వం ఉండి రమేశ్ వేములవాడ ఎమ్మెల్యేగా పోటీ చేశారని గతంలో శ్రీనివాస్ హైకోర్టుని ఆశ్రయించారు. రమేశ్ జర్మన్ పౌరసత్వం నిజమేనని గతేడాది డిసెంబర్ లో నిర్ధారించిన కోర్టు, శ్రీనివాస్ కు రూ.25లక్షలు, న్యాయసేవ ప్రాధికార సంస్థకు రూ.5లక్షలు చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం రమేశ్ జరిమానా కట్టారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ ఇండియన్ సిటిజన్ కాదని తాను ముందు నుంచీ చెబుతూనే ఉన్నానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. చెన్నమనేని తప్పుడు పత్రాలు సృష్టించి ఎన్నికల్లో పోటీ– చేయకుంటే పదేండ్ల క్రితమే తాను ఎమ్మెల్యే అయ్యేవాడిని తెలిపారు. కోర్టులపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన చెన్నమనేని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆంధ్రా ప్రభుత్వంపై.. పాస్టర్ హత్యాప్రభావం





**పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య ప్రభావం ప్రపంచమంతా జ్ఞాపకం చేసుకుంటుంది**

**క్రైస్తవుల ఐక్యత దెబ్బకు దిగివచ్చిన ప్రభుత్వం**

**లోలోపల ప్రభుత్వ కుట్రలు మాత్రం పెరిగిపోతూనే ఉన్నాయి**

**పాస్టర్ ను కిరాతకంగా హతమార్చిన హంతకులకు ప్రభుత్వ అండ పుష్కలంగా ఉంది**

**పోస్టుమార్టం నివేదికతో బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా.!**

**మూడు గంటల వ్యవధిలో ముగియాల్సిన పోస్టుమార్టం నివేదికలు 18 రోజులుపాటు చేశారు**

**అనుకున్న అబద్దాలను నిజం చేయాలంటే ఆ మాత్రం సమయం పడుతుంది**

**డాక్టర్లారా బహిరంగ చర్చకు సిద్ధం కండి**

**ప్రపంచ స్థాయి మేధావిని పొట్టన పెట్టుకున్న ఆంధ్ర ప్రభుత్వం : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్) :**

హంతకులపై పెట్టాల్సిన కేసులు ప్రజాస్వామ్య వాదులపై పెడుతుండడం ఎంత సిగ్గుమాలిన పనో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పసిగట్టకపోవడం ఓకేత్తైతే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై క్రైస్తవ సమాజానికి పూర్తిగా విశ్వాసం తగ్గిపోతుండడం అంతే బలమైన విశ్వాసమని డాక్టర్ బరిగెల శివ స్పష్టం చేశారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు కారుకులైన హంతకులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నెపంతో క్రైస్తవ సమాజం మండిపడుతుందన్నారు. క్రైస్తవుల ఐక్యతను తట్టుకోలేక ప్రభుత్వం 30 కోట్ల రూపాయలను పాస్టర్లకు నెలవారి వేతనాలుగా చెల్లించడానికి ముందుకు రావడం ఆంధ్ర ప్రాంతంలోని క్రైస్తవులతో పాటు ప్రజలందరూ గమనించాలన్నారు.దీన్ని బట్టి చూస్తే పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య ఎంతటి ఖర్చు ప్రభావాన్ని చూపిస్తుందో అర్ధం చేసుకోవాలన్నారు.క్రైస్తవ పాస్టర్లారా ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వం చెల్లించే డబ్బులను తీసుకోకుండనీ కోరారు.ఒక ప్రపంచ మేధావిని,క్రైస్తవ మేధావిని,సుప్రీంకోర్టులో ఏడు రాష్ట్రాలను సవాలు చేస్తూ కేసు వేసిన డాక్టర్ ప్రవీణ్ పగడాలను భయంకరంగా హతమార్చి దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం పాస్టర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తుండడంలో భాగంగానే అధికారికంగా 30 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్న సంగతిని ప్రతి పాస్టర్

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## భారత్ చేరుకున్న జెడి వాన్స్



### ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం

**న్యూఢిల్లీ,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్) :**

భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ– అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు– సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు– ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం దిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## దశదిన కర్మ కి హాజరైన జై భీమ్ సంస్థల చైర్మన్



**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామం ఆత్మీయ సోదరుడు మెడ సుధాకర్ వాళ్ళ నాన్న మేడ యాకయ్య మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకొని నేడు దశదిన కర్మలో పాల్గొని నా సోదరుడు సుధాకర్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జైభీమ్ సంస్థల,ఫౌండర్,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఈ కార్యక్రమం లో బరిగెల మహేందర్, జిల్లా సురేష్, మారుపట్ల వేను, వశపాక బాబు,జన్ను ప్రకాష్,యాకయ్య తదితరులు పాలొగొన్నారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

2

# కర్ణాటకలో 200 మీటర్ల ఎత్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేయాలి

**వైట్‌ఫీల్డ్ మురుగేష్ నేతృత్వంలో 1035 కి.మీ పాదయాత్ర**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో 200 మీటర్ల ఎత్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేయాలి అని భీమా ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైట్‌ఫీల్డ్ మురుగేష్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా ప్రజలు భీమా ప్రజా సంఘం తరపున 06.03.2025 న బీదర్ జిల్లా నుండి పాదయాత్రగా ఆత్మగౌరవ పోరాటాన్ని ప్రారంభించారు. శనివారం రోజు బెంగుళూరులోని ఫ్రీడం పార్క్‌కు చేరిన పాదయాత్ర అనంతరం బెంగళూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. 200 మీటర్ల ఎత్తులో ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం, హిందీలో సత్యమేవ జయతే అనే సంస్కృత పదం ఉన్న కర్నాటక ప్రభుత్వ చిహ్నాన్ని మార్చాలి మరియు ఐ ఎ ఎస్ మరియు కెఏఎస్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రానికి 200 మీటర్ల అవసరం కాబట్టి గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు 134వ బాబా సాహెబ్ జయంతిలో భాగంగా నాలుగు ప్రకటనలు చేసారు. అందులో డా.బి.ఆర్. భారతదేశంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తామని ప్రకటించిన ఏకైక ప్రదేశం బెంగళూరులో నిర్మించాలని నిర్ణయించుకున్న గౌరవనీయ ముఖ్యమంత్రిని అభినందిస్తున్నాం. మేము డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం 200 మీటర్లు అంటే 656 అడుగుల ఎత్తులో ఉండాలనే డిమాండ్ ఉంది అని అన్నారు.

# అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

**మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్య**
**రాహుల్ తీరుపై భగ్గుమన్న బిజెపి**
**విదేశీగడ్డపై ఇలాంటి వ్యాఖ్యలా అంటూ విమర్శలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్):**

భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు.యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్‌లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు- పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు- వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు- వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్టా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీ-వల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ ఈ నెల 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రాహుల్ అక్కడ ప్రసంగించి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో ముఖాముఖి సాగిస్తారు.

# ఆంధ్ర ప్రభుత్వంపై పాస్టర్ హత్యా ప్రభావం

మొదటి పేజీ తరువాయి

గమనించాలన్నారు.ప్రవీణ్ పగడాల హత్యను దారి మళ్ళించడం కోసమే ఇలాంటి కుయుక్తులు ప్రభుత్వం చేస్తుందని క్రైస్తవ పాస్టర్లు గమనించకపోతే ఆయా సంఘాల్లో పరిశుద్ధంగా బైబిల్ ప్రసంగాలు చేయడం మానివేయయాలన్నారు. దేశవ్యాప్తంగా క్రైస్తవ సమాజాన్ని బలపరచడం కోసం ఒకే ఒక్కడు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాస్టర్ డాక్టర్ ప్రవీణ్ పగడాల ధైర్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన మరణం తన కండ్లమందు భయభ్రాంతులను గుర్తుకుచేస్తున్నప్పటికిని మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మతమార్పిడిపై దురుద్దేశంగా ఉత్తరాది రాష్ట్రాలు వేసిన కేసును సవాల్ చేస్తూ కేసులో నిలబడి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోగొట్టుకోగలిగినాడంటే ఎంతటి త్యాగానికి ఒడుగట్టినాడో పాస్టర్ల సమాజం గమనించాలన్నారు.మంత్రి నారా లోకేష్ హత్య జరిగిన రోజు తన ట్విట్టర్ వేదికగా యాక్సిడెంట్ అని పోస్ట్ చేసిన పదాన్ని తన రెడ్ బుక్ లో రాసుకోవాలని సూచించారు. పోస్టుమార్టం నివేదికలతో బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఎంత మొద్దుబారినతనాన్ని ప్రదర్శించారో కేసు విచారణలో మాట్లాడిన అబద్ధాలే గుర్తుకు చేస్తున్నాయన్నారు. ఇంచుమించుగా మూడు గంటల్లో ముగియాల్సిన పోస్టుమార్టం నివేదికలు 18 రోజుల పాటు కాలయాపన చేస్తూ ముందస్తుగా అనుకున్న విధంగా అధికారుల ప్రణాళికలను అమలుపరచుకునే విధంగా కుట్రలు పన్నారన్న సంగతి తేట తెల్లగా అర్థమైపోతుందన్నారు. డాక్టర్లారా బహిరంగ చర్చకు సిద్ధం కండంటూ సవాల్ విసిరారు. తెలిసిందే చేసాం మాసిపోతుందిలే అనుకుంటే ఉద్యోగాలు సైతం ఊడిపోగలవు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ప్రపంచ స్థాయి మేధావిని పొట్టన పెట్టుకున్న ఆంధ్ర ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులు ఒకరిని మించి మరొకరు పోటీపడి వంగి ....వంగి .... పనిచేస్తూ ప్రభుత్వ కుట్రలలో పాలిభాగస్తులై ఘాఢంగా మేప్పును పొందారన్నారు. బండి నడుపుతూ స్కిడై కింద పడితే ముఖంపై లోతైన గాయాలు తగలడంతో పాటు భద్రత కలిగిన హెల్మెట్ ధరించిన వ్యక్తికి తల వెనుక భాగానా రక్తస్రావం సంభవించే విధంగా బలమైన గాయాలు ఎట్లా తగిలాయో డాక్టర్లు పత్రిక సమావేశ నిర్వహించి క్రైస్తవ సమాజానికి తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుపారన్నారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల కాలిగోరి మురికి విలువకు సరిపడని చెత్త వెధవలు కూడా టీవీ డిబేట్లో కూర్చుని తాగి పడిపోయాడని సంబోధిస్తూ చిల్లరగాళ్లలా మాట్లాడుతుండడం సంకరజాతికి పుట్టిన మనుషుల లక్షణాలని గుర్తుంచుకోవాలన్నారు. క్రైస్తవులారా ఐక్యత వీడకడంటూ సూచించారు. హంతకుల ఆచూకీ ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రభుత్వాన్ని సూటిగాడు అడిగారు హంతకులను గుర్తించకపోతే ప్రభుత్వానికి ఎన్నటికీ ఉన్న ప్రమాదం తప్పదన్నారు. ఒక్కొక్కొని కుట్రలన్నీ వెలుగులోనికి వస్తుండడంతో జడుసుకుంటున్నారన్నారు. ప్రాముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే హైదరాబాద్ వైన్ మార్ట్ లో వైన్ కొనుగోలు చేసినట్లుగా హంతకుని సీసీటీవీ ఫుటేజ్ లలో మొట్టమొదటగా కనిపిస్తుండగా పాస్టర్ ప్రవీణ్ పగడాలను హంతకులు హైదరాబాదులోనే కిడ్నాప్ చేసి హతమార్చినట్లు యావత్ క్రైస్తవ ప్రపంచం బలంగా విశ్వసిస్తుందన్నారు. క్రైస్తవ పెద్దలారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మనకు ఎలాగూ న్యాయం జరగదని తేలిపోవడంతో కనీసం పాస్టర్ ప్రవీణ్ పగడాలను హతమార్చిన హంతకులు హైదరాబాదులో కిడ్నాప్ చేసినట్లు స్పష్టంగా తేలిపోతుండడంతో హైదరాబాద్ ప్రాంతం తెలంగాణ ప్రభుత్వం పరిధిలోనికి వస్తుంది కాబోలు తెలంగాణ ప్రాంతానికి చెందిన క్రైస్తవ పాస్టర్లంతా ఏకమై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి హైదరాబాదులో ప్రవీణ్ పగడాల ఇంటి నుండి బయటకు వెళ్లిన సంఘటనలను విచారించే విధంగా ఆర్జి పెట్టుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంలో హైడ్రా కమిషనర్ గా కొనసాగుతున్న ఐజి ఏవి రంగనాథ్, సిపి కొట్టకుండా శ్రీనివాస్ రెడ్డి ,సిపి ఆనంద్, సైబరాబాద్ సీపీ సుధీర్ బాబు లాంటి పోలీస్ ఉన్నతాధికారులు ఎవరో ఒకరితో విచారణ చేయించే విధంగా వేడుకొండంటూ సూచించారు. హత్య ప్రస్థానం మొదలైందే హైదరాబాదులో అయినందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసు విచారణను కొనసాగించే హక్కు, అవకాశాలు న్యాయపరంగా,చట్టపరంగా కలవన్నారు. ప్రపంచ దైవజనులు డాక్టర్ కే ఏ పాల్ రాజమండ్రి హైకోర్టులో వేసిన కేసుతో సిబిఐ విచారణకు ఆదేశించినట్లయితే ప్రజలకు క్రైస్తవ సమాజానికి మేలు జరగబోతుందని విశ్వసించాలన్నారు. పోలీస్ అధికారులు హంతకులను పట్టుకోలేక అత్యుత్సాహంతో ప్రజాస్వామ్యవాదులపై కేసులు పెడుతున్నందున కేసులు పెడుతున్న అధికారులపై హెచ్‌ఆర్సీలలో కేసులు వేయండి అని ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్రపూరితంగా హతమార్చిందని ప్రభుత్వానికి ప్రజలందరూ బలంగా విశ్వసిస్తుండడంతో ఏమీ చేతగాక అక్రమ కేసుల పరంపర కొనసాగిస్తూ ప్రజాస్వామ్యవాదులు భయపడే విధంగా బలంగా నమ్మకం కలిగేలా చేస్తున్నాయన్నారు. ఒక్క పాస్టర్ ను హతమారిస్తే కోట్ల మంది క్రైస్తవుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసినట్లన్న సంగతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు. నెమ్మది... నెమ్మదిగా హత్యకు సంబంధించిన అక్రమాలని ఒక్కొక్కటిగా బయటకు రాబోతున్నాయి జాగ్రత్త సుమీ అంటూ హెచ్చరించారు. సంఘటన జరిగిన స్థలంలో మౌఖిక మోఖ ప్రాథమిక విచారణ చేపట్టిన ఎమ్మార్వో పాస్టర్ ప్రవీణ్ పగడాల సెల్ఫోన్, ఐప్యాడ్ ల్యాప్టాప్ లను ఎవరికి ఇచ్చాడు ఎక్కడ దాశాడు వాటిలో ఉన్న డాటాను ఏం చేశాడో సమాజానికి తెలపాలన్నారు. హత్య కేసు ఆధారాలను తారుమారు చేసి ఆక్సిడెంట్ గా చిత్రీకరించి మేమే గెలిచామని అధికార బలంతో విర్రవీగుతున్న ప్రతి ఒక్కరు తప్పకుండా బయటకు వచ్చే రోజు వస్తుందన్న సంగతిని మర్చిపోవద్దని హెచ్చరించారు

# మహిళా అగోరి అలియాస్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌కి ఫిర్యాదు

**భారత చట్టాలను ,భారత రాజ్యాంగాన్ని అవమానపరిచిన,మహిళ అఘోరి అలియాస్ శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి**
**పివి రావు మాల మహానాడు జాతీయ కార్యవర్గ సభ్యులు మూలే మేఘరాజు**

**కొల్లాపూర్ (జై భీమ్ న్యూస్)**

మహిళ అఘోరి ఆలియా శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్పీ కార్యాలయంలో,ఎస్పీ గైక్వాడ్ వైభవ్ గారికి ఫిర్యాదు చేసిన పివి రావు మాల మహానాడు జాతీయ కార్యవర్గ సభ్యులు మూలే మేఘరాజు,ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ,గత కొంతకాలంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సనాతన ధర్మాన్ని కాపాడుతానంటూ మహిళా అఘోరి అలియాస్ శ్రీనివాస్ రోడ్లపై తిరుగుతున్న విషయం అందరికి తెలిసిందే అని,ఈ మహిళా అగోరి గత కొద్ది రోజుల కిందట ఒక మహిళను పెళ్లి చేసుకున్న విషయం కూడా తెలిసిన విషయమే, అయితే ఈ విషయాలపై శశి టీవీ రిపోర్టర్ మహిళా అగోరి తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న సమయంలో మీరు భారత చట్టాలను గౌరవించాలి కదా అని రిపోర్టర్ అడగ్గా తొక్కల భారత చట్టాలు అంటూ..భారత రాజ్యాంగాన్ని మరియు చట్టాలను బూతులు తిడుతూ.. అలాగే భారత రాజ్యాంగాన్ని రాసిన. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని సైతం బూతులు తిడుతూ, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవమైన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచిన మహిళా అఘోరి అలియాస్ శ్రీనివాస్ పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని , అలాగే హిందువుల మనోభావాలను మరియు దళిత బడుగు బలహీన వర్గాల మనోభావాలను దెబ్బతీసిన మహిళా అగోరిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గారిని కోరినట్లుగా తెలిపారు. లేనిపక్షంలో తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల లో పీవీ రావు మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరికలు చేశారు.





# నవ ప్రపంచాన్నినిర్మిద్దాం

**తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి**
**జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి**
**ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్ పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్కు



ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

# సంపాదకీయం

## ఆకాశవాణి తొలి స్వరకర్త



సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయన తొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్ధరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన 'జయభేరి, వాయించు నగారా గీతం' మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్థశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు. 1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940–41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు. ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు. రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల – మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం – సంక్లిష్టత, ప్రాచీనత – ఆధునికత, అచ్చ తెలుగు మాటలు – సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి. ప్రయోగాలు – సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఠాగూర్ అకాడమీ రత్న – రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ – ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్, కళారత్న అవార్డు – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం – 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి, ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి – అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ – మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి, నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

# భూభారతితో రెతుల సమస్యలకు పరిష్కారం

### దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్):**

రైతుల సమస్యలు సులభంగా పరిష్కరించే విధంగా తీసుకు వచ్చిన గొప్ప చట్టం భూ భారతి ఆర్వోఆర్ చట్టమని దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండలం సంత బజార్ల, మూసాపేట మండలం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో భూ భారతి కొత్త చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాత చట్టాల వల్ల రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. నిపుణులు, మేధావులతో చర్చించి 12 రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి ఆ చట్టాల్లో ఉన్న మంచిని తీసుకొని భూభారతి చట్టాన్ని రూపొందించిందని వెల్లడించారు. భూ భారతి చట్టంలో ఉన్న నిబంధనలను వివరించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు– చేస్తుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యం ను కూడా కొనుగోలు చేస్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూ భారతి చట్టంపై ఈ నెల 17 నుండి 29 వరకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు– తెలిపారు , జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తుల్లో 100 లో 80 మంది భూ సమస్యలతో వస్తున్నారని వెల్లడించారు. సమావేశంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, నియోజకవర్గం ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి శంకరాచారి ,తహశీల్దార్లు రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం

సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణకోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటేచాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతోపాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూపరిరక్షణపై అవగాహనకోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 22న 'ధరిత్రి దినోత్సవం' జరుపు కుంటున్నారు. ... 1962లో అమెరికన్ సెనెటర్ నెల్సన్‌కి వచ్చి న ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. 1969లో నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించు కునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైంది. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం ధరిత్రి దినోత్సవం జరుపుకుం టున్నాం.ప్రపంచ వ్యాప్తంగా 175 కంటే ఎక్కువ దేశాల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్దే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఏదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.



# రవివర్మ చిత్రాలకు ప్రేరణ

### అంజనీబాయి మాల్పెకర్‌

"రవివర్మకే అందని ఒకేఒక అందానివో" "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980)కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే.చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహా భారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పెకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని" ,"ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పెకర్ (22 ఏప్రిల్ 1883 – 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి. హిందుస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విద్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు. గోవాలోని మాల్పేలో 22 ఏప్రిల్ 1883లో కొంకణి భాష మాట్లాడే గోవా సంగీత కారుల కుటుంబంలో అంజనీ జన్మించారు. ఆమె తాత గుజాబాయి, తల్లి నబుబాయిలు సంగీత ప్రపంచంలో చాలా ప్రసిద్ధి చెందిన వారు. తన 8వ ఏట ఉస్తాద్ నజీర్ ఖాన్ వద్ద భెండి బజార్ గరానా శైలిలో సంగీత శిక్షణ తీసుకున్నారు. గురువుతో పాటు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు నమోదు చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కఠోన సంగీత సాధన చేసిన ఆమె 1899లో తన 16వ ఏట ముంబైలో మొదటిసారి కచేరి చేశారు. ఆ సమయంలో మహిళలు ప్రదర్శనలు ఇచ్చేవారు కాదు. కానీ అంజనీ మాత్రం తన కచేరీల ద్వారా ఎంతో గౌరవం పొందారు. 1920 వరకు ఆమె సంగీత కెరీర్ చాలా బాగా సాగింది. అయితే ఆమె గురువు చనిపోవడంతో ప్రజా ప్రదర్శనలకు దూరమైనారు. అందమైన ఆమె రూపం కూడా ప్రదర్శనలకు దూరం కావడానికి ఒక కారణం. కచేరిలో కొందరు ప్రేక్షకుల నుంచి వచ్చే వేధింపులు ఆమెను బాధించేవి. దాంతో ఆమె కచేరిలు ఆపేసి 1923 నుంచి పూర్తిగా సంగీత శిక్షణకే సమయం కేటాయించేవారు. ఆమె వద్ద సంగీతం నేర్చుకున్న కుమార్ గాంధర్వ, కిషోర్ అమోంకర్ ప్రసిద్ధ సంగీత కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన గాత్రంతో పాటు అపూర్వమైన అందం ఆమె సొంతం. ప్రముఖ చిత్రకారుడు ఎం.వి. ధురంధర్ ఆమె చిత్రాన్ని గీసినప్పుడు రవివర్మ చూసి అబ్బురపడ్డారట. తమ చిత్రాల ర్పూప కల్పనకు ఆమెను ప్రేరణగా తీసుకున్నారు. "లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని", "ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు అంజనీ ప్రేరణగా నిలిచారు. 1958లో, కేంద్ర సంగీత నాటక అకాడమీ వారు ఇచ్చే సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకొన్న మొట్ట మొదటి మహిళగా నిలిచింది అంజనీబాయి.

# ఎసిబికి చిక్కిన లంచగొండు ఉద్యోగులు

### నాలుగు చోట్ల నలుగురు పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్21(జై భీమ్ న్యూస్) :**

ఏసీబీ అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఒక్క రోజే పలు ప్రాంతాల్లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సీఐ, జనగామ జిల్లా చిల్పూర్ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ పట్టుబడగా..తాజాగా లంచం తీసుకుంటూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నాగారం మున్సిపల్ డీఈ రఘు ఏసీబీకి దొరికాడు. నాగారం మున్సిపాలిటీలో రమేష్ అనే కాంట్రాక్టర్ దగ్గర రూ. 75 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. జనవరి 27 , 2025 నుంచి నాగారం మున్సిపాలిటీ– పదవి కాలం పూర్తయింది. ఆ రోజు నుంచి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా అధికారి స్పెషల్ ఆఫీసర్ ఉన్నా.. అధికారులు లంచం తీసుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. పీఎస్ లో రూ. లక్ష లంచం తీసుకుంటుండగా సీఐ సతీష్ కుమార్, ఆయన అనుచరుడు ఓ తెలుగు న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ భూమి సెటిల్ మెంట్ విషయంలో ఆరుగురు వ్యక్తుల దగ్గర నుంచి రూ.15 లక్షల వరకు డిమాండ్ చేశాడు మణుగూరు సీఐ సతీష్ కుమార్. 4 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఇందులో భాగంగా ముందుగా రూ. లక్ష పీఎస్ లో సీఐ అనుచరుడికి ఇస్తుండగా.. ముందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు అతడిని పట్టుకున్నారు. లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ టీ–వీ ఛానల్ జర్నలిస్ట్ తో పాటు స్టేషన్ సీఐ ఫోన్లను తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. లంచం తీసుకుంటూ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన జనగామ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎసిబి డిఎస్‌పి సాంబయ్య కథనం ప్రకారం.. చిల్పూరు మండలానికి చెందిన ఆవుల లింగయ్య తన 1.20 ఎకరాల భూమిని సర్వే చేయమని కోరగా ఆర్ఐ వినయ్‌కుమార్ రూ.26 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని బాధితుడు ఎసిబి అధికారులకు వివరించాడు. వారి సూచనల మేరకు సోమవారం కార్యాలయంలో ఆ డబ్బులు స్వయంగా తీసుకుంటుండగా ఆర్ఐని పట్టు–కున్నారు. ఇటీవల స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడి ఘటన మరువకముందే మళ్లీ దాడి జరగడంతో నియోజకవర్గ కేంద్రంలో చర్చనీయాంశమైంది. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎసిబి డిఎస్‌పి తెలిపారు.



# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రమబద్ధీకరణ న్యాయమైనది

**ఆల్ ఇండియా నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. పుల్లా శ్రీనివాస్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని వివిధ ప్రభుత్వాలను అనేక సందర్భాల్లో కోరడం జరిగింది. కానీ ఏ ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోక పోవడం శోచనీయమైనదని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల క్రమబద్ధీకరణ న్యాయమైన డిమాండ్ అని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆల్ ఇండియా నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా. పుల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నిర్వహిస్తున్న మూడవరోజు సమ్మెకు విచ్చేసి తమ అసోసియేషన్ మద్దతును తెలియజేస్తూ ఆయన మాట్లాడినారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సామాజిక సమస్యగా భావించి మానవతా దృక్పథంతో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బాలరాజు మరియు పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిశోధక విద్యార్థి బి నర్సింహారావు లు విచ్చేసి తమ మద్దతును తెలియజేస్తూ ఉన్నత విద్యారంగం సంక్షోభంలో నుండి కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని భావించిన యూనివర్సిటీ మేధావులు ఈ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యను ఇంతవరకు పరిష్కరించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కాంట్రాక్టు అధ్యాపకులు కోరడం సహజమైనదేనని వారి సమస్య పరిష్కరించకుంటే తెలంగాణలో సామాజిక సంక్షోభం నెలకొంటుందని మాట్లాడినారు. ఈ సమ్మె కు వివిధ డిపార్ట్మెంట్లో విద్యార్థిని విద్యార్థులు టెంట్ కు విచ్చేసి తమ మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా. సంకినేని వెంకన్న, డా. బిక్షపతి, డా. శ్రీధర్ కుమార్ లోద్,డా. సాదు రాజేష్, డా. సతీష్, డా. ఫిరోజ్, డా. జూల సత్య, డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా. ఆరూరి సూర్యం, డా. సూర్యనారాయణ,డా. వెంకటేశ్వర్లు, సిద్ధార్థ, డా. శ్రీదేవి, డా. శ్రీలత,డా. కవిత, డా. స్వప్న, డా. వందన, డా. వీణ,డా. వాణిశ్రీ, డా. పరినఫాతిమా, డా. బ్లేస్సి ప్రియాంక, డా. సుజాత, డా. సునీత , డా. గడ్డం కృష్ణ, డా. బ్రహ్మం, డా. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదర్శ విశ్వబ్రాహ్మణ సంక్షేమ భవన ట్రస్ట్ లో విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం 8వ విస్తృత స్థాయి సమావేశం సిద్దోజు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షోపన్యాసం అనంతరం సంవత్సర కాలానికి సంబందించిన కార్యదర్శి, కోశాధికారి నివేదికను సభ్యుల ముందు ప్రవేశ పెట్టగా చిన్న చిన్న సవరణలు, సూచనలతో ఎకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జరిగిన నూతన కమిటీ ఎన్నికకు ఎన్నికల అధికారులుగా సహకార సంఘ విశ్రాంత ఉద్యోగులు కలకోట నర్సింహచారి,బింగి లక్ష్మీనారాయణలు వ్యవహారించారు. ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయగా నియమిత స్థానాల కన్న ఎక్కువ నామినేషండ్లు రావడంతో సభ్యుల ఆమోదంతో లక్కీ డీప్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా సిద్దోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారిగా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా ఆకోజు సురేందర్ రావు,సంయుక్త కార్యదర్శిగా తాడూరి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా మట్టెవాడ బ్రహ్మాచారి, రాగి కరుణాకర్, సిద్దోజు సూర్యప్రకాష్, శ్రీరామోజు గిరిబాబులను ఎన్నుకున్నారు. సభ్యుల సలహాలు,సూచనలు తీసుకుంటూ సంఘ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కమిటీ



అభిప్రాయపడింది.నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ని సందర్శించిన రామగుండం ట్రాఫిక్ పోలీసులు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ట్రైమింగ్స్ సెంటర్ ను రామగుండం ట్రాఫిక్ పోలీస్ అధికారులు సోమవారం సందర్శించారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండడంతో, ఈ సెంటర్ నిర్వహణపై అధ్యయనం చేసేందుకు రామగుండం ట్రాఫిక్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించాల్సిన రికార్డులు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ఏ విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని మొదలైన అంశాలపై ట్రాఫిక్ ఏసిపి రామగుండం ట్రాఫిక్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఈ సెంటర్లో మందుబాబులకు నిర్వహించిన కౌన్సిలిను రామగుండం పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీపి సత్యనారాయణ, హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్లతో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. గత నెల మార్చిలో మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగిన 18వ జాతీయ పోలీస్ షూటింగ్ (స్పోర్ట్స్) ఛాంపియన్ షిప్ లో తెలంగాణ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించి మూడు వందల మీటర్ల మహిళా జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సుబేదారి ఏఎస్ఐ సువర్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు కాలంలో ఈ క్రీడలో రాణించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని పోలీస్ కమిషనర్ సువర్ణకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలపై తరిగొప్పుల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ సస్పెండ్ చేసిన సీపీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

తరిగొప్పుల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి. బాలాజీ, కానిస్టేబుల్ ఎన్. రాజు ఓ కేసు విషయంలో నిందితుడికి సహకారం అందించేందుకు గాను నిందితుడి నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లుగా వచ్చిన ఆరోపణలపై పోలీస్ అధికారి చేపట్టిన విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో సదరు హెడ్ కానిస్టేబుల్ జి. బాలాజీ, కానిస్టేబుల్ ఎన్. రాజులను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు.

# మే 6న బౌద్ధగయలో ఆర్పిఐ (అంబేద్కర్) పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



మే 6న బౌద్ధగయలో ఆర్పిఐ (అంబేద్కర్) పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కర్ణాటక అధ్యక్షుడు మహేష్ గొల్నాకర్ తెలిపారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం 06 మే 2025న సాయంత్రం 5 గంటలకు హొటల్ గ్లామర్ ప్యాలెస్, కాలచక్ర మైదాన్ సమీపంలో, మహారాణి రోడ్, బౌద్ధ గయా, బీహార్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు దీపక్ భావు నికల్జే అధ్యక్షతన నిర్వహించబడుతోంది అని తెలిపారు. సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించనున్నారు.

1) మహాబోధి మహావిహార ముక్తి ఆందోళన్కు మద్దతు ఇవ్వండి మరియు 1949 బిటిఎంసి చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్

2) బీహార్లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి

3) వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం

4) కులం ఆధారంగా అంతర్గత రిజర్వేషన్లు

5)) ప్రైవేట్ రంగ రిజర్వేషన్

6) ప్రభుత్వ సర్వీసుల్లో రిజర్వేషన్ కోటాను పూర్తి చేయడం

7) బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలను నిర్వహించాలి

8) రాజ్యాంగ విద్య పాఠశాల నుంచే ప్రారంభం కావాలి.

9) పార్టీకి ప్రజల్లో ఆదరణ పెంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించండి.

11) రిపబ్లికన్ భావజాలాన్ని ప్రజల్లో వ్యాప్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించడం

12) నేషనల్/స్టేట్ ఎగ్జిక్యూటివ్ యొక్క కొత్త నిర్మాణం

రాష్ట్రపతి అనుమతితో ఇతర అంశాలపై చర్చిస్తామన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి. డాక్టర్ మోహన్ లాల్ పాటిల్, జాతీయ నాయకులు పాల్గొంటారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) పార్టీ కర్ణాటక రాష్ట్ర కార్యవర్గ కార్యవర్గం, అన్ని జిల్లాల జిల్లా అధ్యక్షులు మరియు తాలూకా అధ్యక్షులు సహా నాయకులు తప్పకుండా హాజరు కావాలి అని కోరారు.

# మురికివాడల నివాసితులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం: కృష్ణప్ప



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

మరతహల్లి మురికివాడ నివాసితులకు కనీస సౌకర్యాలు కల్పించడం లో అధికారులు విఫలం అయ్యారని భీమా సంఘం మహా కూటమి నాయకుడు కనల్లీ కృష్ణప్ప స్లంబోడ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగుళూరు నగరంలోని మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మరతహల్లి మురికివాడ నివాసితులకు పునరావాసం కల్పించడానికి భీమా సంఘటన మహా కూటమి నాయకులు 650 కుటుంబాల గురించి చర్చించడానికి సోమవారం స్తంబోడు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. కన్నాల్లి కృష్ణప్ప మాట్లాడుతూ బెంగుళూరు మరతహల్లి సమీపంలో సమీపంలోని ప్రభుత్వ భూమి సంబంధించి కర్ణాటక కొలగేరి డెవలప్మెంట్ బోర్డ్ కింద ఇవ్వాలని ప్రభుత్వ భూమిలో మరతహల్లి మురికివాడ నివాసితులకు పునరావాసం కోసం బోర్డు చట్టంలోని సెక్షన్-11 ప్రకారం డిక్లరేషన్ జారీ చేయడం గురించి వినతి పత్రం లేఖలో వివరించామని తెలిపారు. ఈ ప్రాంతంలోని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేటప్పుడు భీమా సంఘటన మహా కూటమిని విశ్వాసంలోకి తీసుకోవాలని మేము వారిని అభ్యర్థిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమా సంఘటన మహా కూటమి నాయకుడు కనల్లి కృష్ణప్ప, మారి,గంగన్న, పార్వతమ్మ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ఎం. కిష్టయ్యను సన్మానించిన పరిశోధక విద్యార్థులు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




సమాజాభివృద్ధిలో సామాజిక పరిశోధనలే కీలకం అని ప్రభుత్వపాలన విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.క్రిష్టయ్య అన్నారు, విశ్వవిద్యాలయ ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం విభాగాధిపతి ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యశాల ప్రారంభ సమావేశం లో ఏప్రిల్ 21వ తేది విభాగ సెమినార్ హాల్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు, సామాజిక శాస్త్ర పరిశోధనలో పరిశోధకులు సామాజిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని, క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలో వాస్తవికతను ప్రతిబింబించాలని, విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనానికి పూనుకోవాలని, పరిశోధనలో వాస్తవికతను ప్రజల ముందు ఉంచాలని, సామాజిక సమస్యలకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజుల కార్యశాలలో ప్రతి రోజు నిష్ణాతుల చే ప్రసంగాలు ఉంటాయని ఆచార్య పి. శ్రీనివాస రావు వెల్లడించారు.

# యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో రెండో గేటు ముందు యూనివర్సిటీ ల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రభుత్వ యూనివర్సిటీలలో 1270 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు గా బోధన చేస్తున్నారన్నారు వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని గత నెల రోజులుగా వాళ్ళు ఆందోళన చేస్తూ గత మూడు రోజుల నుండి సమ్మె చేస్తున్నారు అన్నారు. ఈ సమ్మె కారణంగా విద్యార్థులకు క్లాస్ జరగకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు యూనివర్సిటీలలో ఖాళీలు భర్తీ చేయక ప్రొఫెసర్లను నియమించకపోవడం వల్ల యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లే క్లాసులు బోధించి గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీలలో



విద్యార్థుల భవిష్యత్తుకి దారులు వేశారన్నారు స్వార్థం లేకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారితో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించి తక్షణమే వాళ్లు విధుల్లో చేరే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆ డిమాండ్ చేశారు. లేదంటే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మెకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పిడిఎస్ యు విద్యార్థి సంఘంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, రంజిత్ కుమార్, యూనివర్సిటీ కార్యదర్శి పవన్ కళ్యాణ్, నాయకులు ముషారాఫ్, ఆదిత్య, అరవింద్, ఠాగూర్, ఆకాష్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకీ చిక్కిన అవినీతి ఆర్ఐ

**భూ సర్వే కోసం రూ.26 వేలు డిమాండ్..**
**రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు..**

**జనగామ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. జిల్లాలోని చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ దాడులు చేయగా.. ఆర్ఐ వినయ్ కుమార్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. భూ సర్వే కోసం డబ్బులు డిమాండ్ చేయగా.. బాధితులు సోమవారం రూ. 26 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆర్ ఐని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇటీవలే జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ లో సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా చిల్పూర్ మండల కేంద్రంలో ఏసీబీ దాడులు జరగడంతో తీవ్ర చర్చగా మారింది.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ వరంగల్ నందు హజ్ యాత్రికుల కోసము ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఇందులో భాగంగా వీరికి ఓరల్ పోలియో వ్యాక్సిన్ , మీనింగ్ కోకల్ వ్యాక్సిన్, సీజనల్ ఇన్ఫ్లుయ వ్యాక్సిన్లు 53 మందికి గాను 47 మందికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ చేయించుకొని వ్యాక్సినేషన్ సర్టిఫికెట్స్ తీసుకోవాలని సూచించారు. వీరితో పాటుగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీన అఫ్రోజ్, డాక్టర్ పర్వీన్ ,డాక్టర్ రజా హైదర్, జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు హనీఫ్ సిద్ధికి, డిడిఎం ప్రవీణ్, ఎంపీహెచ్వో రమేష్ ,విసిసిఎం శిరీష, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ హనుమకొండ ఆఫీసు సిబ్బంది జ్యోతి రెహమాన్, సునీల్ జయంత్ పాల్గొన్నారు.




## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

**నాగోల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



రంగారెడ్డి జిల్లా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఆకుల దీపిక(38) హస్తినాపురం టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు భర్త రవికుమార్ పిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మీర్పేట్ పోలీసులు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



పరకాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను నిర్వాహకులు, స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. గత సీజన్లో సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు వచ్చాయా అని రైతులను కలెక్టర్ అడుగగా వచ్చాయని రైతులు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలో అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫాంలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మిలతో కలిసి డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి డిఇఓ జ్ఞానేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఎంఈఓలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, కిచెన్, భోజనశాల, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తోందన్నారు. యూనిఫాంలో తయారీ ప్రక్రియ వేగవంతం చేసి మే 20 తేదీలోగా సిద్ధం చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఎం రేణుక, ఏఓ రామచంద్రరావు ఎడిఎంసీ వహీదా, టీఎంసీ రమేష్ , సిఓలు ఆర్ పి లు,స్టచింగ్ ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా కాంట్రాక్టు అధ్యాపకుల అరెస్టులు నిరసిస్తూ రాస్తారోకో



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

శాంతియుతంగా ఉస్మానియా యూనివర్సిటీలో తమ న్యాయబద్ధమైన డిమాండ్ కోసం సమ్మెను కొనసాగిస్తున్న ఉస్మానియా కాంట్రాక్ట్ అధ్యాపకులను ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ అక్రమంగా అరెస్టు చేయించడానికి నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కేయూ రెండవ గేటు ఎదురుగా రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

## రవీందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇటీవల మరణించిన సంస్కృతం అధ్యాపకులు రవీందర్ కుటుంబానికి తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎం సతీష్ కుమార్, జె ఎస్ డబ్ల్యూ టీవీ సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు చిలువేరు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల యుగంధర్, చిర్ర వెంకట్, ఆర్ తిరుపతి ల ఆధ్వర్యంలో అధ్యాపకుల సహకారంతో హన్మకొండలో వారి నివాసానికి వెళ్లి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి భార్యకు పిల్లలకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో పనిచేస్తూ ఇటీవల మరణించిన రవీందర్ మృతుని కుటుంబానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అన్ని విధాల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున కోరడం జరిగింది. అదేవిధంగావారి పిల్లలకు చదువులకు వారి అవసరాలకు అయ్యే ఖర్చును ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అందించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## ప్రపంచ క్రైస్తవుల మార్గదర్శి పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ప్రపంచ క్రైస్తవులకు మార్గదర్శి, రోమన్ కాథలిక్ చర్చి పరమ గురువైన పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. క్రైస్తవ సమాజానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోప్ అనుయాయులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రేమ, కరుణ మార్గాలను బోధిస్తూ, పేదల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, అంతర్ధార్మిక సామరస్యం కోసం పోప్ ఫ్రాన్సిస్ గారు చేసిన కృషి అసాధారణమని, స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. అర్జెంటీనాలో సామాన్య కుటుంబంలో జన్మించి, పోప్ స్థాయికి ఎదిగిన ఆయన, తన నిరాడంబర జీవనశైలితో, ప్రజలకు చేరువై, వాటికన్ సిటీని, పోప్ స్థానాన్ని సామాన్యులకు మరింత సన్నిహితం చేసిన మహోన్నత గురువర్యులుగా చరిత్రలో నిలిచిపోతారని ముఖ్యమంత్రి అన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన పోప్ ఫ్రాన్సిస్ బోధనలు మరియు సేవలు రాబోయే తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తున్నామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాంతి, ఆయన భక్తులకు మనోధైర్యం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు..

**పట్టుబడ్డ టీవీ రిపోర్టర్ గోపి,సీఐ సతీష్ కుమార్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**



మణుగూరులో ఓ భూమి కేసులో నాలుగు లక్షలు లంచం డిమాండ్. ఓ విలేకరి ద్వారా లావా దేవి. లక్ష ఇస్తుండగా ట్రాప్ చేసి పట్టుకున్న ఏసిబి అధికారులు..

# అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు దక్కిన అరుదైన గౌరవం

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా సోమవారం అరుదైన పురస్కారం అందుకున్నారు. జాతీయస్థాయిలో అత్యున్నత గౌరవం దక్కింది. సోమవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నార్నూర్ మండలానికి జాతీయస్థాయి ఆస్పిరేషనల్ పురస్కారాన్ని కలెక్టర్ రాజార్షి షాకు అందజేశారు. బ్లాక్ ఆస్పిరేషన్ ప్రోగ్రాంలో భాగంగా దేశంలోని మారుమూల ప్రాంతాలైన 426 బ్లాక్ లను ఎంపిక చేయగా, వాటిలో టాప్ -5 లో నార్నూర్ మండలం ఉన్నత స్కోరును సాధించింది. పరిపాలన విభాగంలో అద్భుత ప్రగతి సూచికలకు అనుగుణంగా ప్రతి ఏటా అత్యున్నత పురస్కారాన్ని కేంద్రం అందిస్తోంది. ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారం'- 2024 కింద తెలుగు రాష్ట్రాల నుండి ఆదిలాబాద్ కలెక్టర్ అరుదైన అవార్డును అందుకోవడం విశేషం. పాలన అంశాల్లో నార్నూర్ అద్భుతమైన ప్రగతి..! ప్రగతిశీల బ్లాక్ ప్రోగ్రాం కింద కిందటేడాది దేశంలోని మారుమూల ప్రాంతాల్లో%శ్రీతీ% నవంబర్ 26 బ్లాక్ లను కేంద్రం ఎంపిక చేసింది. కేంద్ర రాష్ట్రాల నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులను ఈ మండలానికి వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వేగిర పరిచారు. క్షేత్రస్థాయిలో మారుమూల గిరిజన గ్రామాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలుపరిచారు. జాతీయస్థాయి ప్రగతి సూచికల్లో ఐదవ స్థానాన్ని, తెలుగు రాష్ట్రాల్లో నార్నూర్ మండలం ఆస్పిరేషనల్ అవార్డు కింద మొదటి స్థానంతో గౌరవం దక్కిం చుకొని అరుదైన అవార్డును సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలో అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**




ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫాంలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలిసి డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి డిఇఓ జ్ఞానేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఎంఈఓలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, కిచెన్, భోజనశాల, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తోందన్నారు. యూనిఫాంలో తయారీ ప్రక్రియ వేగవంతం చేసి మే 20 తేదీలోగా సిద్ధం చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఎం రేణుక, ఏవో రామచంద్రరావు ఎడిఎంసీ వహీదా, టీఎంసీ రమేష్ , సి ఓ లు ఆర్ పి లు,స్టచింగ్ ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివప్రసాద్ అనే వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేయించిన కానిస్టేబుల్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రక్షణగా ఉండాల్సిన పోలీసు మృగం లా అత్యంత దారుణంగా ఓ అమాయకుడిని హత్య చేయించిన ఘటన వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో చోటుచేసుకుంది. శివప్రసాద్ అనే వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేయించిన కానిస్టేబుల్. ములుగు జిల్లా వెంకటాపురంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ తన పిన్నితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని 2024 ఆగస్టు నెలలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో కానిస్టేబుల్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేసిన అధికారులు. దీంతో సాయి ప్రసాద్ పై కక్ష పెంచుకున్న కానిస్టేబుల్ ప్రైవేట్ సఫారీ గ్యాంగ్ తో అత్యంత దారుణంగా హత్య చేయించాడు. ఇటీవలే హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్య కిడ్నీ సెంటర్ కు వచ్చిన సాయి ప్రసాద్ ను ప్రైవేట్ వాహనంలో వెంబడించి సినీ ఫక్కీలో కిడ్నాప్ చేసి ప్రైవేట్ సఫారీ గ్యాంగ్ తో అత్యంత దారుణంగా కానిస్టేబుల్ హత్య చేయించిన ఘటన వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో చోటుచేసుకుంది. కానిస్టేబుల్ శ్రీనివాస్ మరో ముగ్గురిని అదుపులో తీసుకున్న హనుమకొండ పోలీసులు కానిస్టేబుల్ విచారిస్తున్నట్లు సమాచారం.




# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

**శాయంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**





రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరిధిలోని శాయంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్న ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం లోని మార్గదర్శకాలు, వాటి వివరాలను పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో సమాధానమిచ్చారు. అనంతరం ఈ అవగాహన సదస్సులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి పోర్టల్ తో ప్రజలకు రైతులకు మేలు జరగలేదని అన్నారు. ధరణి పోర్టల్ వలన రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారంలోకి వచ్చాక దాని స్థానంలో భారతి చట్టాన్ని తీసుకొస్తామని ఆనాడు ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీని వేశారని, దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో పర్యటించి సులువుగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు . ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన నాలుగు మండలాల్లో రైతులు, ప్రజలు అందించే సలహాలు సూచనలు భూభారతి చట్టంలో సవరించి పొందుపరిచే అవకాశం లభిస్తుందన్నారు. రైతులకు సులువుగా పట్టాలయ్యే విధంగా భూభారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు మండలాల్లో అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం ద్వారా అధికారులకు అవకాశం లభించిందన్నారు. 30 రోజులలో తహసిల్దార్ భూ సమస్యను పరిష్కరించకపోతే 31వ రోజు అధికారికంగా ఆ సమస్యకు పరిష్కారం లభించినట్లేనని అన్నారు. భూ అంశాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్, ఆపై సీసీఎల్ఏ కు తెలియజేయవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి వరంగల్ లో సీసీఎల్ఏ ను ఏర్పాటు చేసే ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ అవగాహన సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రికార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు అప్పీల్ చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాలను కూడా ఆర్డీవో స్థాయిలో విచారణ చేసి పాసుబుక్కులు కల్పించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుందన్నారు. వారం పది రోజుల్లో ఆన్లైన్ ద్వారా రైతులు ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# మా భూమి గుంజుకొని మమ్ములను బెదిరింపులకు గురి చేస్తున్నారు

**మాదిగ కులం పేరుతో బూతులు తిడుతున్న భూ కబ్జాదారులు**

**హైకోర్టు తీర్పులను బేఖాతరు చేస్తున్నదేవరకొండ సత్యనారాయణ, దేవరకొండ నరసింహ చారి.**

**అయ్యా మాకు న్యాయం చేయండి.**

**ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ ని ఆశ్రయించిన, బాధితులు**

**పెద్దపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని భూమ్ నగర్ లో తమకు సంబంధించిన భూమిలో కొంతమంది సంబంధం లేని వ్యక్తులు భూమి ఇల్లు, కబ్జా చేసి, తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, మాదిగ కులం పేరుతో బూతులు తిడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ చంపడానికి ప్రయత్నిస్తున్నారని, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కి బాధితులు ఫిర్యాదు చేశారు. సోమవారం ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లో, పెద్దపల్లి, బూమ్, నగర్ కు సంబంధించిన ఇల్లు భూమికి సంబంధించిన సమస్య విషయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మన్యంపల్లి యేసుమని, రాజ్యలక్ష్మి లు, సోమవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ ని కలిశారు,, పెద్దపల్లి భూమ్ నగర్ లో తమ, భర్తల కష్టార్జితంతో సర్వే నెంబర్ 668లో కొనుగోలు చేసిన భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో, పెద్దపల్లికి చెందిన దేవరకొండ సత్యనారాయణ దేవరకొండ నరసింహ చారిలు, జిల్లా కోర్టు నుండి హైకోర్టు వరకు మాకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ కోర్టు తీర్పులను కూడా ధిక్కరించి మమ్ములను మాదిగ లంజలు అంటూ కులం పేరుతో తిడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ దృష్టికి తీసుకువెళ్లారు, పెద్దపల్లి భూమ్ నగర్ లో 204, 204 గజాలకు సంబంధించిన, భూమిపై కన్ను వేసిన కొంతమంది రాజకీయ నాయకులు తమ భూమిని కబ్జా చేయాలన్న దురుద్దేశంతో, దేవరకొండ సత్యనారాయణ దేవరకొండ నరసింహచారిలను ఉసిగొలిపి మమ్ముల అనేక ఇబ్బందులకు మానసిక వేదనకు గురి చేస్తూ మాదిగ కులం పేరుతో అవమానపరుస్తూ మాదిగ లంజలు అంటూ, కులం పేరుతో తిడుతున్నారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ దృష్టికి తీసుకువెళ్లారు, దీనిపై నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు సీరియస్ అయ్యారు, వారి వినతిపత్రాన్ని స్వీకరించి, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడుతానని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన తమకు సంబంధించిన భూమిలో సంబంధం లేని వ్యక్తులు కలుగ చేసుకొని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాదిగ కులం పేరుతో చెప్పరాని బూతులు కులం పేరుతో తిడుతున్నారని వారు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ కి ఫిర్యాదు చేశారు, వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందించారు, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై, ఎస్సీ మాదిగ కులం పేరుతో తిడుతూ బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెదిరింపులు హత్యాయత్నం తదితర చట్ట పరిధిలో వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ ని కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీబొంకూరి మధు, మాజీ జెడ్పిటిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, రాష్ట్ర కార్యదర్శి మంథన లింగయ్య, జిల్లా కోకన్వీనర్ సంకన పల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శ్రీబాసంపల్లి కొండయ్య, దళిత నాయకులు కుక్క కనకరాజు వారు, కుక్క మల్లేష్, సతీష్, తదితరులు ఉన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

**చౌటుప్పల్, జై భీమ్ న్యూస్**



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,లను చౌటుప్పల్ మండల విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ ఆధ్వర్యంలో జోనల్ అధ్యక్షులు బొమ్మడి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య , గౌరవాధ్యక్షులు గంగాపురం సత్యనారాయణ,నిమ్మల యాదగిరి,సాతిరి శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు మైలారం రాజు,మండల ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్,గట్టు మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన పదవులు చేపట్టడం పట్ల చైర్మన్,వైస్ చైర్మన్ లకుశు భాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేశారు.వీరు ప్రజలకు మరింత సేవ చేయడానికి భవిష్యత్తులో ఇంకా గొప్ప గొప్ప పదవులు పొందాలని గ్రామీణ వైద్యులు కోరారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మణుగూరు సిఐ, బిగ్ టీవీ రిపోర్టర్‌లు

**భద్రాది కొత్త గూడెం జిల్లా జై భీమ్ న్యూస్**



మణుగూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సీఐ భూమి కేసులో 4లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు. మణుగూరు సీఐ సతీష్ కుమార్. సోమవారం ఖమ్మం ఏసీబీ అధికారులు వలపన్ని అడ్డంగా పట్టుకున్నారు. సోమవారం ఏసీబీ అధికారులు విషయం తెలుసుకుని మణుగూరు పోలీస్ స్టేషన్ పై సోమవారం సాయంత్రం మెరుపు దాడి చేశారు. మణుగూరు మండల కేంద్రంలో సీఐ సతీష్ కుమార్ గత నెల రోజుల నుంచి ఓ భూమి విషయంలో తల దూర్చి బాధితులను ఇబ్బంది పెడుతున్నట్లుగా తెలిసింది. ఆ భూమి విషయంలో సీఐ సదరు బాధితులను బెది రించినట్లు తెలుస్తుంది. అయితే సీఐకి మధ్యవర్తిగా మణుగూరు మండల బిగ్ టీవీ రిపోర్టర్ గోపి మీడియేటర్ గా వ్యవహరించి డబ్బులు వసూళ్లు చేసినట్లు సమాచారం. అయితే భూమి విషయంలో 4లక్షలు రూపాయలు డిమాండ్ చేయగా ఒక లక్ష రూపా యలు సదరు భాదితులు ఇచ్చినట్లు తెలిసింది. ఆ లక్ష రూపాయలు సీఐ తీసుకోవడంతో ఏసీబీ అధికారులు రెడ్ హాండ్ గా రాసాయనిక పరీక్షలు చేసి అభియోగాలకి బలమైన ఆధారాలు సేకరించి పట్టుకున్నారు. సీఐతో పాటు మధ్యవర్తిగా వ్యవహరించినందుకు బిగ్ టీవీ రిపోర్టర్ గోపి పట్టుకున్నారు. వీరిపై కేసు చేయగా సీఐ సతీష్ ని ఎ1, రిపోర్టర్ గోపి ఎ2 గా చేశారు.వీరిపై సెక్షన్లు 318(4), 329(3) బిఎన్ఎస్, తెలంగాణ స్టేట్ గేమింగ్ సవరణ చట్టం సెక్షన్ 5 కేసు నమోదు చేశారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి వరంగల్ ఎస్పీఈ,ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

# కోహ్లీని అధిగమించిన రోహిత్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ స్టార్, టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన శైలిలో తిరిగి వచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 76 పరుగులు చేసి తన క్లాస్‌ను మరోసారి నిరూపించాడు. గత కొన్ని మ్యాచ్‌లలో వరుసగా తక్కువ స్కోర్లు మాత్రమే చేసి నిరాశపరిచిన రోహిత్, ఈ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌తో అభిమానులను ఉత్సాహపరిచాడు. మొదటి అర్ధసెంచరీతో పాటు, ఈ విజయం ద్వారా ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో చెన్నైపై ఘన విజయం సాధించింది. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కు గాను రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పొందాడు. ఈ ప్రదర్శనతో రోహిత్ ఐపీఎల్ గౌరవ జాబితాలో మరో రికార్డును నమోదు చేశాడు. ఇప్పటి వరకూ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు పొందిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ నాలుగవ స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీని అధిగమించి మూడవ స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు అతను 20 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఇదే జాబితాలో ఎబీ డివిలియర్స్ (25), క్రిస్ గేల్ (22) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు, అలాగే విరాట్ కోహ్లీకి 19 అవార్డులు ఉన్నాయి. రోహిత్ శర్మ తన ఆట గురించి మాట్లాడుతూ, "చాలా కాలం ఇక్కడ ఉన్న





తర్వాత, మీరు మిమ్మల్ని మీరు అనుమానించడం ప్రారంభిస్తారు. అలాంటప్పుడు సరైన నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతుంది. అయితే నేను బాగా ప్రాక్టీస్ చేస్తున్నాను, బంతిని బాగా హిట్ చేస్తున్నాను. మనస్సులో స్పష్టత ఉంటే, ఆటలో కూడా స్పష్టత వస్తుంది. ఈ రోజు నేను బంతిని హిట్ చేయాలనుకున్నాను, కానీ అదే సమయంలో నా ఆకారాన్ని, బ్యాలెన్స్‌ను నిలబెట్టుకోవడం కూడా ముఖ్యం," అంటూ అన్నారు. "ఒక ఆటగాడు తన సామర్థ్యాన్ని అనుమానించటం మొదలుపెడితే, ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఈ రోజు నేను నా సహజ శైలిలో ఆడాలని నిర్ణయించుకున్నాను. బంతి ఆర్క్‌లో ఉన్నప్పుడు, నా స్ట్రెంగ్త్‌ను ఉపయోగించి హిట్ చేయాలనిపించింది.

## ఎ కేటగిరిలో పంత్ బి కేటగిరిలో శ్రేయస్ అయ్యర్



సెంట్రల్ కాంట్రాక్ట్‌కు ఎంపికైన క్రికెటర్ల జాబితాను బిసిసిఐ విడుదల చేసింది. ఎ ప్లస్ కేటగిరిలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, బుమ్రా, రవీంద్ర జడేజాలు ఉన్నారు. ఎ కేటగిరిలో సిరాజ్, కెఎల్ రాహుల్, శుభమన్ గిల్, హార్దిక్ పాండ్యా, షమీ, రిషబ్ పంత్‌లు ఉన్నారు. రిషబ్ పంత్‌ను బి కేటగిరి నుంచి ఎ కేటగిరిలోకి బిసిసిఐ మార్చింది. గత సంవత్సరం కాంట్రాక్టు దక్కని శ్రేయస్ అయ్యర్‌కు బి కేటగిరిలో చోటు కల్పించారు. బి కేటగిరిలో సూర్యకుమార్ యాదవ్, కుల్దీప్ యాదవ్, అక్షర పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌లు ఉన్నారు. సి కేటగిరీలో తిలక్ వర్మ, రింకూ సింగ్, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజూ శామ్సన్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ కృష్ణ, రజత్ పాటిదార్, ధృవ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణాలు ఉన్నారు.

## అటు రోహిత్.. ఇటు సూర్యకుమార్..

వాంఖడే స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. రోహిత్(76నాటౌట్‌బీ 45బంతుల్లో 4ఫోర్లు, 6సిక్సర్లు), సూర్యకుమార్(68నాటౌట్‌బీ 30బంతుల్లో 6ఫోర్లు, 5సిక్సర్లు) రాణించారు. దీంతో చెన్నై నిర్దేశించిన 177పరుగుల లక్ష్యాన్ని ముంబయి జట్టు 15.4ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి సునాయా సంగా ఛేదించింది. ఓపెనర్ రికెల్టన్ 24పరుగులు చేసి జడేజా బౌలింగ్‌లో ఔటయ్యాడు. అంతకుముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా(53 నాటౌట్), శివమ్ దూబే(50) అర్ధసెంచరీలతో రాణించగా, యువ ఆటగాడు ఆయుష్ మాత్రే(32బీ 15బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లు) ఆకట్టుకున్నాడు. ఓపెనర్‌గా బరిలో దిగిన తెలుగు ఆటగాడు షేక్ రషీద్ 20 బంతుల్లో ఒక ఫోర్ సహా 19 పరుగులు చేసి సాంట్నర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో బుమ్రాకు రెండు, దీపక్ చాహర్, అశ్వనీకుమార్, సాంట్నర్‌కు ఒక్కో వికెట్ తీశారు.



## సచిన్, గంగూలీ రీప్లేస్‌మెంట్స్ పట్టేసిన సెలెక్టర్లు..

భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, ప్రపంచ అత్యుత్తమ బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్‌ల ఓపెనింగ్ జోడీ ఒంటి చేత్తో టీం ఇండియాకు అనేక మ్యాచ్‌లలో విజయాలను అందించిన సంగతి తెలిసిందే. సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ 1992 నుంచి 2007 వరకు 176 ఇన్నింగ్స్‌లలో భాగస్వామ్యాలను పంచుకున్నారు. ఇందులో ఇద్దరూ కలిసి 47.55 సగటుతో 8227 పరుగులు చేశారు. ఈ ఓపెనింగ్ జోడీ రీప్లేస్‌మెంట్ చేయడంలో బీసీసీఐ ఇన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంది. తాజాగా భారత జట్టుకు వీరి ప్రత్యామ్నాయాలను కనుగొంది. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ త్వరలో ఇద్దరు యువ భారత ఆటగాళ్లకు టీం ఇండియా తరపున అరంగేట్రం చేసే అవకాశం ఇవ్వవచ్చని తెలుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008 సంవత్సరంలో ప్రారంభమైంది. ఆ తర్వాత ఈ లీగ్ భారత జట్టుకు చాలా మంది గొప్ప ఆటగాళ్లను అందించింది. వీరిలో భారత జట్టు ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా ఉన్నారు. నేడు ఈ ఇద్దరు దిగ్గజాలు టీం ఇండియాకు కీలక స్తంభాలుగా మారారు. త్వరలో వీరిద్దరు రిటైర్మెంట్ చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో టీం ఇండియా మరో ఇద్దరు యువ ఆటగాళ్లను పొందబోతోంది. వీరి పేర్లు 17 ఏళ్ల ఆయుష్ మాత్రే, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. ఈ ఇద్దరు ఆటగాళ్ళు ఐపీఎల్ చరిత్రలో తొలి మ్యాచ్‌లోనే తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా ప్రపంచ క్రికెట్‌లో తమ ఉనికిని చాటుకున్నారు. ప్రత్యేకత ఏమిటంటే వైభవ్, ఆయుష్ ఇద్దరూ అండర్-19 టీం ఇండియాలో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్స్‌గా ఆడుతున్నారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున తన తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. తన ఐపీఎల్ కెరీర్‌లోని మొదటి బంతికే శార్దూల్ ఠాకూర్ బంతిని స్టాండ్స్‌లోకి పంపి, తాను లాంగ్ రేస్ గుర్రం అని, త్వరలో భారత జట్టులోకి బలమైన ఎంట్రీ ఇస్తానని ప్రపంచానికి చాటి చెప్పాడు. లక్నో సూపర్ జెయింట్స్‌పై వైభవ్ కేవలం 20 బంతుల్లోనే 34 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఈ కాలంలో వైభవ్ స్ట్రైక్ రేట్ 170గా ఉంది. వైభవ్ ఇలాగే రాణిస్తే, త్వరలోనే టీం ఇండియా సీనియర్ జట్టులో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం లభిస్తుంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీకి 14 ఏళ్ల వయసులో ఐపీఎల్ అరంగేట్రం చేసే అవకాశం ఇవ్వగా, ఒక రోజు తర్వాత ఆదివారం మహేంద్ర సింగ్ ధోనీ నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ 17 ఏళ్ల ఆయుష్ మాత్రేకు అవకాశం ఇచ్చింది. ఆయుష్ మాత్రే ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు.



## సిఎస్‌కెపై రోహిత్ విజృంభన.. అరుదైన రికార్డులు బద్దలు



ఐదుసార్లు ట్రోఫీ గెలిచిన ముంబై ఇండియన్స్ జట్టు ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌ని మాత్రం అత్యంత చెత్తగా ప్రారంభించింది. అందరూ ఈ టీమ్ ప్లేఆఫ్స్‌కి రావడం కష్టమని భావించారు. కానీ, ఆ ఊహల్ని తారుమారు చేస్తూ.. ఎంఐ జట్టు మంచి కమ్‌బ్యాక్ ఇచ్చింది. వరుసగా మూడు మ్యాచ్‌లలో విజయం సాధించి.. తమ ప్లేఆఫ్స్ ఆశలను ఇంకా సజీవంగా చేసుకుంది ముంబై. ఇది చూసిన ముంబై అభిమానులు కోరిన ఇంకో కోరిక కూడా నెరవేరింది. అదేంటంటే.. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం. నిన్న చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఫ్యాన్స్‌కి ఆకాంక్షించినట్లు రోహిత్ వీరవిహారం చేశాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ విజృంభించి ఆడాడు.45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సులతో 76 పరుగులు చేసి జట్టును విజయం వైపునకు నడిపించాడ. ఈ క్రమంలో పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అత్యధికసార్లు ప్లేయర ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. రోహిత్ 20 సార్లు ఈ అవార్డును అందుకోగా.. ఆ తర్వాతి స్థానంలో 19 అవార్డులతో విరాట్ కోహ్లీ ఉన్నాడు. 25 సార్లు ఈ అవార్డును సొంతం చేసుకొని ఎబి డివిలియస్స మొదటిస్థానంలో ఉన్నాడు. ఇక అత్యధిక పరగుల లిస్ట్‌లో రోహిత్ రెండో స్థానానికి చేరాడు. 264 మ్యాచుల్లో రోహిత్ 2 సెంచరీలు, 44 అర్ధ శతకాలతో 6,786 పరుగులు చేశారు. ఈ లిస్ట్‌లో విరాట్ మొదటి స్థానంలో ఉన్నాడు. 260 మ్యాచుల్లో కోహ్లీ 8 సెంచరీలు, 86 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. నిన్నటి రోహిత్ స్కోర్‌తో అత్యధిక పరుగుల లిస్ట్‌లో శిఖర్ ధవన్(6,769) మూడో స్థానానికి పడిపోయాడు.

## పంజాబ్‌పై బెంగళూరు ఘన విజయం

### అర్ధ శతకాలతో రాణించిన కోహ్లీ, పడిక్కల్

సొంత గడ్డపై జరిగిన పరాభావాని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వారి సొంతమైదానంలో ఓడించి రివేంజ్ తీర్చుకుంది. ఈ హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ నిర్దేశించిన 158 పరుగుల లక్షాన్ని బెంగళూరు సునాయాసంగా ఛేదించింది. మరో 7 బంతులు ఉండగానే లక్ష్యాన్ని అందుకుంది. విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్ బ్యాట్ ఝులిపించడంతో కేవలం 3 వికెట్లు కోల్పోయి ఐపిఎల్1లో ఐదో విజయాన్ని నమోదు చేసింది. 158 పరుగుల లక్ష ఛేదనకు దిగిన బెంగళూరు బ్యాటర్లు.. ఓపెనర్ విరాట్ కోహ్లీ (73 54 నాటౌట్ (54 బంతులు: 7ఐ4, 1ఐ6), దేవదత్ పడిక్కల్ 61(35 బంతులు: 5ఐ4, 4ఐ6) అర్ధ శతకాలతో చెలరేగడంతో బెంగళూరుకు విజయం నల్లేరుపై నడకగా మారింది. విరాట్ చివరివరకూ క్రీజులో ఉండి బెంగళూరుకు విజయాన్ని అందించారు. 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ దిగిన పంజాబ్‌కు ఓపెనర్లు జట్టుకు శుభారంభాన్ని అందించారు. 4.2 ఓవర్లలో 42 వద్ద ప్రియాంష్ ఆర్య(15)ను స్పిన్నర్ కృనాల్ పాండ్యా ఔట్ చేసి. మరో ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ (33)ను సైతం పాండ్యానే పెవిలియన్ పంపాడు. ఆతరువాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను కుదురుకోనివ్వలేదు. 10 బంతులాడిన అయ్యర్ 6 పరుగులు చేసి రొమారియో షెఫర్డ్ బౌలింగ్‌లో కృనాల్ పాండ్యా పట్టిన క్యాచ్‌కు ఔటయ్యాడు. అంతకుముందు మ్యాచ్‌లో బెంగళూరుపై చెలరేగిన నేహాల్ వధేరా (5) రనౌట్ కావడంతో పంజాబ్ కు ఊహించని దెబ్బ తగిలింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన జోష్ ఇంగ్లిష్ (29)ను, అదే ఓవర్లో 5వ బంతికి మార్కస్ స్టోయినిస్ (1)ను సైతం క్లీన్ బౌల్డ్ చేశాడు బౌలర్ సుయాష్ శర్మ. ఆతరువాత మరో వికెట్ పడకుండా శశాంక్ సింగ్ (31), మార్కో జాన్సన్ (25)లు స్కోరు బోర్డును ముందుకు నడిపారు. బంగళూరు బౌలర్లను ఎదుర్కొంటూ క్రీజులో కొనసాగారు. దీంతో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## తమ్ముడు విడుదల- తెలివైన అడుగు



చాలా ఆశలు పెట్టుకుని చేసిన రాబిన్ హుడ్ తీవ్రంగా నిరాశ పరచడంతో నితిన్ అభిమానులు తమ్ముడు కోసం ఎదురు చూస్తున్నారు. వకీల్ సాబ్ తర్వాత అదే దిల్ రాజు బ్యానర్లో దర్శకుడు వేణు శ్రీరామ్ చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు బానే ఉన్నాయి. ప్రస్తుతం చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న తమ్ముడుని జూలై 4 విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్టుగా లేటెస్ట్ అప్డేట్. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ ఇంకొద్ది గంటల్లో లేదా రోజుల్లో ఆ లాంఛనం జరిగిపోవచ్చు. ముందు మే లేదా జూన్ అనుకున్నారు కానీ కాంపిటీషన్ దృష్ట్యా ఇప్పుడు జూలై లాక్ చేసుకుని తెలివైన అడుగు వేశారు.ఎందుకంటే నితిన్ కు వరసగా డిజాస్టర్స్ పడ్డాయి. ఒక ఫ్లాప్ తర్వాత మరీ తక్కువ గ్యాప్ లో ఇంకో సినిమా వస్తే దాని ప్రభావం బిజినెస్ తో పాటు ఓపెనింగ్స్ మీద పడుతుంది. ఇలా జరగకుండా ఉండాలంటే పబ్లిసిటీ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వైరల్ ప్రమోషన్లు ప్లాన్ చేసుకోవాలి. ఇవి హడావిడిగా జరిగేవి కాదు. రాబిన్ హుడ్ కు కొంత మేర చేశారు కానీ పనవ్వలేదు. ఈసారి రిపీట్ అనిపించకుండా కొత్త తరహా స్ట్రాటజీలు అవసరం. అందుకే ఏప్రిల్ మినహాయించి ఇంకో రెండు నెలలు సమయం ఉంటుంది కాబట్టి టెన్షన్ లేకుండా అన్నీ చూసుకోవచ్చు. అందుకే జూలై 4 మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. అక్కా తమ్ముడు సెంటిమెంట్ మీద కమర్షియల్ కథ రాసుకున్న వేణు శ్రీరామ్ ఈ తమ్ముడుని పెద్ద బడ్జెట్ తోనే తెరకెక్కించారు. ఒక్క ఫైట్ కే రెండు కోట్లకు పైగా ఖర్చు పెట్టడం నితిన్ కు గతంలోనే జరగలేదు. ఇలాంటి యాక్షన్ ఎపిసోడ్స్ చాలా బాగా వచ్చాయని అంటున్నారు.

## సలార్ సంగీత దర్శకుడు డైరెక్టరయ్యాడు



కెజిఎఫ్, సలార్ తో టాలీవుడ్ ప్రేక్షకులకూ దగ్గరైన సంగీత దర్శకుడు రవి బస్రూర్ మెగా ఫోన్ చేపట్టాడు. ఈయన డైరెక్షన్ చేసిన వీర చంద్ర హాస మొన్న శుక్రవారం కర్ణాటక థియేటర్లలో పెద్ద ఎత్తున విడుదలయ్యింది. పాజిటివ్ టాక్ తో మంచి వసూళ్లు తెచ్చుకునే దిశగా పరుగులు పెడుతోంది. తెలుగు డబ్బింగ్ వచ్చే వారం ఏప్రిల్ 25 రిలీజ్ చేస్తున్నారు. మరీ ఆలస్యం చేయకుండా త్వరగా తీసుకురావడం మంచి ఆలోచనే. జానపద కళల మీద విపరీతమైన ఇష్టమున్న రవి బస్రూర్ ఈ వీరచంద్రహాస కోసం యక్షగానం నేపథ్యాన్ని తీసుకున్నాడు. పది నిమిషాలు తక్కువ మూడు గంటల నిడివితో దీన్ని రూపొందించాడు.థియేటర్ ఎక్స్ పీరియన్స్ పరంగా చెప్పాలంటే ఇదో కొత్త అనుభూతిని ఇవ్వనుంది. తెలుగు వాళ్ళకూ పరిచయమున్న యక్ష గానం కొత్త జనరేషన్ కు తెలియకుండా పోయింది. అయితే కన్నడనాట దీనికి ఆదరణ ఉంది. అందుకే రవి బస్రూర్ ఈ ప్రపంచాన్ని సరికొత్తగా పరిచయం చేయాలని ఇలాంటి బ్యాక్ డ్రాప్ ఎంచుకున్నాడు. సంగీతం తనే సమకూర్చుకుని రెండు బాధ్యతలు నెరవేర్చాడు. అయితే మ్యూజిక్ డైరెక్టర్లు దర్శకులుగా మారిన దాఖలాలు ఇప్పటి తరంలో అస్సలు లేవు. ఇళయరాజా, కీరవాణి, మణిశర్మ, రాజ్ కోటి, ఏఆర్ రెహమాన్, దేవిశ్రీ ప్రసాద్, తమన్, మిక్కీ జె మేయర్ ఇలా ఎవరూ దీని జోలికి వెళ్ళిందే లేదు. కానీ రవి బస్రూర్ ఈ సాహసం చేశాడు. వీరచంద్రహాసలో మరో విశేషం ఏంటంటే శాండల్ వుడ్ స్టార్ శివరాజ్ కుమార్ ఒక కీలకమైన క్యామియో చేయడం. జైలర్, పెద్ది ద్వారా మనకూ దగ్గరైన ఈ సీనియర్ నటుడి స్క్రీన్ ప్రెజెన్స్ చంద్రహాసకు బాగా ఉపయోగపడిందని అక్కడి టాక్.

## బిగ్ బాస్ ఆఫర్‌పై అమర్ దీప్ భార్య ఏమన్నదంటే..

బుల్లితెరపై పలు సీరియల్స్ చేసి హీరోగా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్నాడు అమర్ దీప్. పలు సీరియల్స్, టీవీ షోలతో ఫేమస్ అయిన అమర్ దీప్ ఆ తర్వాత బిగ్ బాస్ సీజన్ 7లోకి అడుగుపెట్టాడు. విన్నర్ మెటిరియల్ గా షోలోకి ఎంట్రీ ఇచ్చిన అమర్ దీప్.. తన ఆట తీరుతో మరింత మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇక ఈ షోలో రన్నరప్ గా నిలిచిన సంగతి తెలిసిందే. బిగ్ బాస్ షో తర్వాత పలు షోలలో పాల్గొంటున్నాడు. అలాగే అతడి భార్య తేజస్విని గౌడ సైతం సుపరిచితమే. పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. వీరిద్దరి కొన్నాళ్లు ప్రేమలో ఉండి 2022లో పెళ్లి చేసుకున్నారు. అయితే కొద్దిరోజులుగా వీరిద్దరి పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక రూమర్స్ వినిపిస్తున్నాయి.అలాగే తేజస్విని గౌడ ఈసారి బిగ్ బాస్ రియాల్టీ షోలోకి వెళ్లే ఛాన్స్ అందుకుందని.. త్వరలో రాబోయే సీజన్ కు వెళ్లనుందనే టాక్ నడుస్తుంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని బిగ్ బాస్ షోకు వెళ్లడం పై క్లారిటీ ఇచ్చింది. తనకు లాస్ట్ టైం కూడా బిగ్ బాస్ నుంచి ఆఫర్ వచ్చిందని.. మీటింగ్ కు కూడా వెళ్లి వచ్చానని తెలిపింది. అంతకు ముందు వెళ్దాం అనుకున్నప్పటికీ అమర్ దీప్ బిగ్ బాస్ షోకు వెళ్లొచ్చిన తర్వాత తనకు అంతగా ఇంట్రెస్ట్ లేదని తెలిపింది.



# ‘కింగ్ డమ్’ మాట మీద ఉంటేనే..



విజయ్ దేవరకొండ కెరీర్ లో అత్యంత ఖరీదైన ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న కింగ్ డమ్ విడుదల మే 30 అని గతంలోనే ప్రకటించారు. ఇంకో నలభై రోజులు మాత్రమే ఉండటంతో ఖచ్చితంగా ఆ డేట్ ని అందుకోలేదేమోననే అనుమానాలు ఇండస్ట్రీ వర్గాల్లో మొదలయ్యాయి. కొందరు ఒక అడుగు ముందుకేసి వాయిదా పక్కా అని ప్రచారం మొదలుపెట్టారు. కానీ సితార ఎంటర్ టైన్మెంట్స్ మాత్రం డెడ్ లైన్ మీటయ్యేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నట్టు సమాచారం. ప్రస్తుతానికి డబ్బింగ్ పనులు వేగవంతం చేశారు. ఇటీవలే హీరో పార్ట్ మొదలై దాని తాలూకు ఫోటోలు సోషల్ మీడియాలో విడుదల చేశారు.అసలు సమస్య అనిరుధ్ రవిచందర్ తో ఉంది. తనేమో బిజీగా ఉన్నాడు. రీ రికార్డింగ్ కి తగినంత సమయం ఇస్తేనే బెస్ట్ రాబట్టుకోవచ్చు. హడావిడి చేసి ఒత్తిడి తెస్తే అవుట్ ఫుట్ తేడా కొడుతుంది. కమల్ హాసన్ ఇండియన్ 2, అజిత్ పట్టుదల దానికి ఉదాహరణ. అయితే అనిరుధ్ కు కింగ్ డమ్ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో నాని జెర్సీ నుంచే మంచి బాండింగ్ ఉంది. పైగా తెలుగులో సితార సంస్థకు అతనిచ్చే ప్రాధాన్యం ఎక్కువ. ఇది దృష్టిలో పెట్టుకుంటే కనక బీజీఎమ్ కోసం క్వాలిటీ టైం ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. కింగ్ డమ్ కోసమే గౌతమ్ తిన్ననూరి తన మరో సినిమా మేజిక్ పోస్ట్ ప్రొడక్షన్ ఆపేశాడు. సో కింగ్ డమ్ మాట మీద ఉంటేనే మంచిది. ఎందుకంటే జూన్ లో కుబేర, కన్నప్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలు క్యూ కట్టి ఉన్నాయి. ఒకవేళ హరిహర వీరమల్లు కనక మేలో రాకపోతే అది కూడా జూన్ కు వెళ్తుంది. అప్పుడు ఓపెనింగ్స్ పరంగా కింగ్ డమ్ కు ఇబ్బందులు తలెత్తే అవకాశాలను కొట్టిపారేయలేం. పైగా అన్ని భాషల్లో విడుదల కాబట్టి సోలో డేట్ కోసం చాలా కసరత్తు చేసి మే 30 లాక్ చేసుకున్నారు. వదులుకుంటే చిక్కులు తప్పవు. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రమోషన్ల కోసం ఓ రెండు వారాలు కేటాయించుకోవాలి. సో కింగ్ డమ్ టీమ్ కాళ్లకు చక్రాలు కాదు రాకెట్లు తగిలించుకుని మరీ పరుగులు పెట్టాల్సి ఉంటుంది.

## సంక్షోభంలో ఏఎం రత్నం



ఒకప్పుడు దక్షిణాదిన ఒక వెలుగు వెలిగిన నిర్మాతల్లో ఏఎం రత్నం ఒకరు. శ్రీ సూర్య మూవీస్ అనే బేనర్ కనిపిస్తే చాలు.. ఆ చిత్రం మీద భారీ అంచనాలు ఏర్పడేవి. కర్తవ్యం, భారతీయుడు, స్నేహం కోసం, ఖుషి లాంటి భారీ విజయాలతో నిర్మాతగా వైభవం చూశారాయన. ఆ రోజుల్లో ఉన్న బడ్జెట్ పరిమితులను ఏమాత్రం పట్టించుకోకుండా భారీగా ఖర్చు పెట్టి సినిమాలు తీసేవారాయన. ఎందరో నిర్మాతలకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. కానీ ఎలాంటి నిర్మాతకైనా నిలకడగా విజయాలు సాధించడం కీలకం. అవి లేకే రత్నం కూడా వెనుకబడిపోయారు. ముఖ్యంగా తన కొడుకు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తీసిన సినిమాలన్నీ ఆయన్ని దారుణంగా దెబ్బ కొట్టాయి. వేరే చిత్రాలు కూడా వర్కవుట్ కాక.. కొన్నేళ్ల సినిమా నిర్మాణానికే దూరం అయిపోయారు రత్నం. మళ్లీ ఆయన చాలా గ్యాప్ తర్వాత మొదలుపెట్టిన పెద్ద సినిమా.. హరిహర వీరమల్లు. ఈ సినిమా కోసం దయానందరెడ్డి అనే భాగస్వామిని కూడా తెచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్ హీరో.. క్రిష్ దర్శకుడు.. పైగా పీరియడ్ స్టోరీ.. ఇంకేముంది బాక్సాఫీస్ బద్దలే అనుకున్నారంతా. సినిమా మొదలైనపుడు, టీజర్ వచ్చినపుడు హైప్ మామూలుగా లేదు. కానీ పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఇతర సినిమా, రాజకీయ కమిట్మెంట్ల ప్రభావం ‘వీరమల్లు’పై పడి ఆ సినిమా అన్యాయం అయిపోయింది. మొదలైన ఐదేళ్లకు కూడా రిలీజ్ కాని పరిస్థితి. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడ్డ ‘వీరమల్లు’ను మే 9 నుంచి కూడా పోస్ట్ పోన్ చేశారన్నది స్పష్టం. ఇంకా అధికారిక ప్రకటన అయితే రాలేదు. చివరి షెడ్యూల్ చిత్రీకరణకు పవన్ ఎప్పుడు హాజరవుతాడో క్లారిటీ లేదు. ఇప్పటికే సినిమా బడ్జెట్ తడిసి మోపెడైంది. వడ్డీల భారం మోయలేనంతగా మారింది. మరోవైపు సినిమాకు ఇంతకుముందున్న హైప్ అంతా తగ్గిపోయింది.

## ఖుష్బూ ‘ఎక్స్’ ఖాతా హ్యాక్

సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ ‘ఎక్స్’ ఖాతా హ్యాక్ అయింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఆమె ఎక్స్ ఖాతాలో వరుస సందేశాలు పోస్ట్ అవుతున్నాయి. ఆయా మెసేజ్‌లు చూసిన నెటిజన్లు ఆమె ‘ఎక్స్’ ఖాతా హ్యాకైందని భావించారు. ఈ క్రమంలోనే ఖుష్బూ దీనిపై క్లారిటీ ఇచ్చారు. తన ఇన్‌స్టా వేదికగా తాజాగా ఒక పోస్ట్ పెట్టారు. తన అకౌంట్ హ్యాకైందని.. హ్యాకర్ల నుంచి తనకు సందేశం కూడా వచ్చిందని ఆమె చెప్పారు. ” నా ఎక్స్ (ట్విటర్) ఖాతా హ్యాకయ్యింది. ఎంత ప్రయత్నించినా లాగిన్ కాలేకపోతున్నా. ఐడీ, పాస్‌వర్డ్ వివరాలను అది తీసుకోవడం లేదు. గడిచిన కొన్ని గంటల్లో నా పేజీలో పోస్ట్ అయిన ఏ సందేశం నాది కాదు. సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం. నా ఖాతాలో ఎలాంటి సందేశాలు వచ్చినా దయచేసి అది నేను చేయలేదని గ్రహించండి. అప్పటి వరకూ ఇన్‌స్టా వేదికగా నేను అందరికి అందుబాటులో ఉంటా” అని ఆమె పోస్ట్ పెట్టారు. తన ఖాతాను హ్యాక్ చేసిన వ్యక్తి నుంచి తనకు వాట్సాప్ మెసేజ్ వచ్చిందని ఆమె తెలియజేశారు. హ్యాకర్ ఫోన్ నంబర్‌తోపాటు పంపిన సందేశాన్ని స్క్రీన్ షాట్ తీసి షేర్ చేశారు. ”హారు ఖుష్బూ నీ ట్విటర్ ఖాతాను నేనే హ్యాక్ చేశా. నీ ఖాతా మాకు ఏ విధంగాను ఉపయోగపడుతుందనుకోను” అని అందులో రాసి ఉంది. ఈ సందేశాన్ని షేర్ చేసిన ఆమె.. ఈ విషయంపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తమిళనాడు సైబర్ క్రైమ్ విభాగాన్ని కోరారు. అంతేకాకుండా హ్యాకర్ తన పేజీలో క్రిప్టో కరెన్సీ గురించి పోస్టులు పెడుతున్నారని ఆమె చెప్పారు. తాను దానిని ప్రోత్సహించడం లేదని తెలిపారు. సెలబ్రిటీల సోషల్‌మీడియా ఖాతాలు హ్యాక్‌కు గురి కావడం ఇదేం తొలిసారి కాదు. ఇటీవల సింగర్ శ్రేయాఘోషల్, మంచు లక్ష్మి, త్రిష ఖాతాలు హ్యాక్ అయ్యాయి.



# ప్రియదర్శి షాకింగ్ కామెంట్స్..

కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ హీరోగా ఒకొక్క మెట్టు పైకి ఎక్కుతున్నాడు నటుడు ప్రియాదర్శి.. కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పెళ్లి చూపులు సినిమాలో తన కామెడీ టైమింగ్ తో ఒక్కసారిగా పాపులర్ అయ్యేడు ప్రియదర్శి. ఆతర్వాత ఎన్నో సినిమాల్లో కమెడియన్ గా చేశాడు. ఆతర్వాత హీరోగా మారి పలు సినిమా చేసి మెప్పించాడు. ఇక ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన సినిమాల్లో బలగం సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బలగం సినిమాతో ప్రియదర్శి క్రేజ్ మారిపోయింది. తన నటనతో బలగం సినిమాకు వన్ ఆఫ్ ది హైలెట్ గా నిలిచాడు దర్శి. ఈ సినిమా తర్వాత ఇప్పుడు వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నాడు. ఇటీవల కోర్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.నాని నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. థియేటర్స్ లో కోర్ట్ సినిమాకు మంచి రెస్పాన్స్ అందుకుంది. అలాగే ఇప్పుడు ఓటీటీలోనూ అదరగొడుతుంది ఈ మూవీ.. ఇక ఇప్పుడు సారంగపాణి జాతకం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు దర్శి. ఇదిలా ఉంటే తాజాగా దర్శి చేసిన కామెంట్స్ ఇండస్ట్రీలో హీట్ పుట్టిస్తున్నాయి. తన కెరీర్ లో చెత్త సినిమా అంటూ దర్శి కామెంట్స్ చేశాడు. ప్రియదర్శి నటించిన సినిమాల్లో మిఠాయి సినిమా ఒకటి.. ఈ సినిమా చేసి తాను తప్పు చేశా అని అన్నారు. ఆ సినిమా తన కెరీర్ లో ఓ చెత్త సినిమా అని.. ఆ సినిమాను నేను మనస్ఫూర్తిగా ఒప్పుకోలేదు. డైరెక్టర్ కూడా అంత ఆసక్తిగా ఆ సినిమా చేయలేదు.

